మధ్యంతర భృతి ప్రకటించాలి

పీఆర్సీ కమిటి వేసి ఐ.ఆర్ మరిచారు!
ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయిశ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేయాల్సిన 12వ పీఆర్సీలో భాగంగా 45శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న శ్రీకృష్ణ దేవరాయ కళ్యాణమండపం నందు జరుగుతున్న ఉపాధ్యాయ ఉద్యమ శిక్షణ తరగతులలో భాగంగా రెండవరోజు

-2లో



విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 11, డిసెంబర్ 2023 | 8 పేజీలు

14న రాష్ట్రవ్యాప్త ఆందోళన

- కరువు, తుఫానుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
- కడప జిల్లాలో కరువుపై స్పందించని ఎమ్మెల్యేలు, ఎంపీ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు

విశాలాంధ్ర-కడప బ్యూరో : రాష్ట్రవ్యాప్తంగా ఒకవైపు కరువు, మరోవైపు మిచౌంగ్ తుఫాను వల్ల ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయి కష్టాల్లో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదని కరువు, తుఫాన్ సహాయక చర్యలపై డిసెంబర్ 14న జిల్లా కలెక్టరేట్ల వద్ద జరుగు ఆందోళనలు జయప్రదం చేయాలని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. ఓబులేసు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈశాన్య, నైరుతి ఋతుపవనాలు దరిచేరక తగినంత వర్షపాతం నమోదు కాలేదు అన్నారు. వర్షాలు వస్తాయన్న నమ్మకంతో రైతులు దుక్కి దున్ని, ఎరువులు, విత్తనాలు విత్తితే మొలకెత్తకుండానే బుగ్గి పాలయ్యాయి అన్నారు. అరాకొరగా వేసిన పంటలు కూడా తెగుళ్లు, వర్షాభావంతో పూర్తిగా ఎండిపోయాయన్నారు. మరోమారు కడప జిల్లా కరువు వాతన పడ్డప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 103 కరువు మండలాల జాబితాలో ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో ఒక్క మండలం కూడా కరువు జాబితాలో చేర్చకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రతి గ్రామానికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి కరువు, వలసలు, ఆత్మహత్యల నుండి శాశ్వతంగా విముక్తి చేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగా, వెలుగొండ, రాజోలి ప్రాజెక్టులు, పంట కాలువలు పూర్తికి అవసరమైన నిధుల కేటాయింపులో తీవ్రమైన నిర్లక్ష్యం చేయడం వల్ల రాయలసీమ మరో మారు కరువాతన పడ్డది అన్నారు. రాయలసీమ నీటి వెతలు తీరేందుకు జాతీయ హెూదా కలిగిన పోలవరం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టంతో పూర్తి చేయడం ద్వారా నీటి సర్దుబాట్ల ద్వారా రాయలసీమకు నీటినందించే వెసులుబాటును కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పోలవరానికి నిధులు కుంటి సాకులు వెతుకుతోందన్నారు. ప్రాజెక్టు సామర్థ్యాన్ని తగ్గించి బ్యారేజిగా మార్చబోతున్నదన్నారు. కర్ణాటక, తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హెూదా, కృష్ణా జలాల పునః పంపిణీ పేరుతో ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నీటిని పునసమీక్ష చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ తీసుకువచ్చి, శ్రీశైలం, నాగార్జునసాగర్ కేఆర్ఎంబి పర్యవేక్షణలోకి నెట్టడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాయలసీమ ప్రయోజనాలకు పెనుముప్పు కలిగించడం వంటి చర్యలను జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించకపోవడం వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టడమే అన్నారు. ఒకవైపు కరువు వల్ల నష్టపోయిన రైతాంగం ప్రజల వివరాలు సేకరించడం పూర్తికాకుండానే మరోవైపు మించౌగ్ తుఫాను వల్ల పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి అన్నారు. వరుస అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతాంగానికి మరో మారు వచ్చిన కరువు తుఫాను వల్ల చేతికొచ్చిన పంటలు చేలోనే తడిసి ముద్దయ్యాయన్నారు. పెట్టుబడి భారం

-2లో

అంతరిస్తున్న చిరుధాన్యాల పంటలు

మొగ్గు చూపని రైతులు, ప్రోత్సహించని అధికారులు



విశాలాంధ్ర-పులివెందుల: కాలగమనంలో అంతరిస్తున్న చిరుధాన్యాల పంటలు అంతరిస్తున్నాయి. వీటిని తృణ ధాన్యాలు, ఆహార ధాన్యాలు అని కూడా పిలుస్తారు. రబీ సీజన్‌లో జొన్న, రాగి, కొర్ర, సజ్జ వంటి పంటలు సాగు చేయడం రైతులకు పరిపాటి: ఈ దఫా రబీ సీజన్ వచ్చిన చిరుధాన్యాల పంటలు కనిపించలేదు. వీటిని సాగు చేయాలన్న మక్కువ రైతులు చూపలేదు. అలాగని వీటిని సాగుచేయమని అధికారులు ప్రోత్సహించలేదు. నాలుగు దశాబ్దాల క్రితం నియోజకవర్గంలో విస్తారంగా సాగు చేసే చిరుధాన్యాల పంటలు నేడు కనీసం పదిశాతం కూడా కనిపించలేదంటే అతిశయోక్తిలేదు. ఒకప్పుడు వీటిని పండించిన రైతు అపురూపంగా చూసుకునేవారు. అలాగే పదికాలాల పాటు పదిలంగా ఉండేందుకు ఇంటి ముంగిట సమీపంలో పాతరలు, కందనాలు ఏర్పాటు చేసుకుని వాటిని నిల్వ చేసుకునే వారు. అటువంటి పాతరలు, కందనాలులు ఎక్కడా కనిపించలేదు. ఉన్నవాటిని కూడా పూడ్చివేశారు. అదే విధంగా ఏ కల్లం చూసినా చిరుధాన్యాలు రాసులు రాసులుగా కనిపించేవి. అంతేకాదు చిరుధాన్యాల వల్ల వివిధ రకాల పక్షులకు ఆహారంగా ఉండేవి. వాటి జీవనం కోసం రైతులు కూడా ఇళ్ల ముంగిట కంకులను వేలాడదీసేవారు కూడా. పంట నూర్పిడి వల్ల కల్లాలలో మిగిలిపోయిన ధాన్యాలు కూడా పక్షులకు ఆహారంగా ఉపయోగపడేవి. ఇలాంటి కనుమరుగైన నేపథ్యంలో పక్షిజాతి కూడా చాలా వరకు అంతరించింది. ఉన్న పక్షులు వాటి జీవనం కోసం అడవుల్లో తలదాచు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే ఒకప్పుడు వీటిని నగదు రూపంలో వినియోగించేవారు. వీటి వల్ల గాలికాలం లేదా కరువు సంబవించిన సమయంలో ఆహార సమస్య ఎదురయ్యేదికాదని పెద్దలు చెబుతున్నారు. జొన్న, రాగి, కొర్ర సంగటి తినడం శరీరం కూడా దృడంగా ఉండేది. వ్యవసాయరంగంలో బలమైన పనులు కూడా అవలీలగా చేసేవారు. శరీర దృడత్వం అనేది స్పష్టమవుతోంది. కానీ నేడు 90శాతం మంది బియ్యంపైనే ఆధారపడ్డారు. పైగా చిరుధాన్యాల వంటకాలు తినడం వల్ల బిపి, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతాయి. ప్రస్తుత కాలంలో బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులు చిరుధాన్యాలపైనే ఆధారపడ్డారు. సగటు మనిషికి దివ్య ఔషదంగా ఉపయోగపడే చిరుధాన్యాలు కళ్లెదుటే కనుమరుగుకావడం దురదృష్టకరం. ఇప్పుడు వీటి ధరలు కూడా ఆశాజనకంగా ఉన్నాయి. కావున ఆహార ధాన్యాల పంటలు సాగు చేయాలన్న ఆలోచన రైతులకు రావాలి, అలాగే వీటిని సాగుచేయమని అధికారులు కూడా ప్రోత్సహించాలి. అంతరించిపోయి ఆహారధాన్యాల పంటలు కళ్లముందు పునదర్శం కావాలని ఆశిద్దాం.

జగన్ పాలనలో ...
రాష్ట్రం సర్వనాశనం

- ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ల చెల్లింపులకు అప్పులు
- పంట నష్ట రైతులను ఆదుకునే పరిస్థితి లేదు
- ఈ ప్రభుత్వ దుర్మార్గ అక్రమ అరెస్టులను న్యాయవాదులు తిప్పి కొట్టారు
- న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడుగా జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలన చేస్తారని, ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే, పరిపాలన అవగాహన రాహిత్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. జియాన్ వ్యాయామ కళాశాలలో ఆదివారం టిడిపి న్యాయవిభాగం ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిఎస్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన

-2లో

డబ్బులు ఇవ్వలేదని ఘర్షణ.. నలుగురి పై కేసు నమోదు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన పసుపులేటి రామచంద్రపై అదే గ్రామానికి చెందిన ముక్కుపోగు శీను బుగ్గయ్య చిట్టెమ్మ గణేశులు శనివారం రాత్రి డబ్బులు ఇవ్వలేదని ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో పసుపులేటి రామచంద్రాకు తీవ్రంగా గాయాలు అయినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథని మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామపురం మండలం నల్లగుట్ట పల్లి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన పశుపులేటి రామచంద్ర (లారీ డ్రైవర్) అదే గ్రామానికి చెందిన ముక్కు పోగు శీను రామచంద్రకు అప్పుగా రూ. 7500 రూపాయలు ఇచ్చారని డబ్బులు ఇవ్వక పోవడముతో శీను తో పాటు బుగ్గయ్య. చిట్టెమ్మ. గణేశులు. తన పై దాడి చేసి తీవ్రంగా గాయపడ్డరని బాధ్యతని బంధువులు చికిత్స కోసం శనివారం రాత్రి కడప రిమ్స్ తరలించారు. ఈ మేరకు కడప హౌస్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి రామాపురం పోలీస్ స్టేషన్కు బదిలీ చేసినట్టు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

నేడు దర్గా స్వామి ఆశ్రమంలో వనభోజనం

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని నీలకంఠరావు పేట పంచాయతీ శ్రీ సాయి దర్బార్ నగర్ నందు వెలసిన శ్రీ సద్గురు దర్గా స్వామీజీ. శ్రీ సద్గురు మాతాజీ ఆలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ నుంచి వేద పండితులు సిద్దర్ప నంద స్వామీజీ. బాలాజీ స్వామీజీ. బెంగళూరు నుంచి వేద పండితులు రుద్రాభిషేకా లు హాజరయ్యి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమా నికి మండలంలోని కాకుండా అన్నమయ్య జిల్లా. కడప జిల్లా. నెల్లూరు. చిత్తూరు. తిరుపతి జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు భక్తులు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 11వ పీఆర్సీ కాలపరిమితి ముగిసి 6నెలలు కావస్తున్నప్పటికి విధి విధానాలు లేని 12వ పీఆర్సీని ఏర్పాటుచేసి చేతులు దులుపుకోవడం, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం అన్నారు. అదేవైఖరి 12వ పీఆర్సీ విశయంలో అవలంభిస్తే మాత్రం తగుమూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేకపోవడంతో ఉపాధ్యాయ శిక్షణ పొందిన అనేకమంది నిరుద్యోగులు వేయి కళ్లతో ఎదురు చూస్తు న్నారన్నారు. ఏకోపాధ్యాయ పాఠశా లలు ఎక్కువగా పెరగడంతో నాణ్యతాప్రమాణాలు దెబ్బతింటున్నాయని, ప్రతి పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు చేపట్టి వెంటనే డీఎస్సీ నిర్వహించి ఖాళీలు భర్తీ చేయాలన్నా రు. మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డీఏలు మంజూరు చేయాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరించడం ప్రజాస్వామ్య విధానంలో మంచిపద్ధతి కాదన్నారు. అధికారంలోకి రానప్పుడు ఒకలా, అధికారంలోకి వచ్చాక ఒకలా మాట్లాడి ఉద్యోగులను మోసం చేయడం మానుకోవా లన్నారు. ఎలాంటి హామీ ఇవ్వని రాష్ట్రాలే సీపీఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తుంటే, అధికారంలోకి వచ్చిన వారంలోపే సీపీఎస్ రద్దుచేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ హామీ ఇచ్చిన మన ప్రభుత్వం మాత్రం సీపీఎస్ విశయంలో అనుసరిస్తున్న సాగదీత ధోరణి మానుకోవాలన్నారు. సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న జడ్పీపీఎఫ్ మరియు ఏపీజీఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్లు చెల్లింపునకు తగుచర్యలు చేపట్టి ఖాతాలు జమచేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వర రావు, మల్లు రఘునాథరెడ్డి, దాదాపీర్, సురేష్‌బాబు, సంగమే శ్వర్‌రెడ్డి, ఏడుకొండలు, వెంకటసుబ్బయ్య, రవికేశవ రావు, చంద్రహాసరెడ్డి, శేఖర్, బాబు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారంలో చరిత్ర సృష్టించిన ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: భారతదేశం లో శాస్త్రీయ,విద్యా విధానం కోసం ఏఐఎస్ఎఫ్ అలు పెరుగని పోరాటాలు చేసి చరిత్ర సృష్టించిందని సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ భాధ్యులు పి మహేష్ పేర్కొన్నారు. సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి సి. బాలసుబ్ర మణ్యం అధ్యక్షతన జరిగిన నియోజక వర్గ స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడా రు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న జఠిలమైన సమస్యల పరిష్కారం కోరకు అలుపెరుగని పోరాటాలు చేసి సాధిం చిన ఎకైక విద్యార్థి సంఘం ఏఐ ఎస్ఎఫ్ అన్నారు. కోడూరు నియోజక వర్గంలో ప్రభుత్వ జూనియర్ కళా శాలలు, ఓబులవారిపల్లి మండలంలో పాలిటెక్నిక్ కళాశాల, పుల్లంపేట మండలంలో ఏపి మోడల్ స్కూల్ ఏర్పాటుకు ఏఐఎస్ఎఫ్ అనేక ఉద్యమాలు చేసి సాధించిందని గుర్తు చేశారు.ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ వరకు ఏఐఎస్ఎఫ్ ను బలోపే తం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణ దేవర,సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి తుమ్మల కృష్ణ చైతన్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్,రాజు, గణేష్,భరత్, రోహిత్ పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల సమావేశం

విశాలాంధ్ర- పులివెందుల: సింహాద్రిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వపు విద్యార్థులు సమావేశమ య్యారు. 1982-83 సంవత్సరానికి సంబంధించిన సుమా రు 80 మంది విద్యార్థు లు ఒకే చోట చేరి వారి అనుభవాలను పంచుకున్నారు. అప్పటి విషయాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల అనంతరం వివిధ ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటూ స్థిరపడిన వారందరూ ఒకే చోట చేరడం వారి ఆత్మీయతకు నిదర్శనంగా నిలిచింది. విశ్రాంత ఉపాధ్యా యుడు మురారెడ్డి, వీరనాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, విశ్రాంత జూనియర్ అసిస్టెం టు మాబు మరింత మంది పూర్వపు విద్యార్థులు కలుకోవడం పట్ల వారందరూ ఆనందపరవశులయ్యారు. కాగా పూర్వపు విద్యార్థులు ఒకే చేర్చేందుకు కృషి చేసిన శ్రీనివాస్‌రెడ్డి, బషీర్, వీరారెడ్డిలను అభినందించారు. అవకాశం ఉంటే మరోసారి కలుద్దా మంటూ అందరూ ఒకరికొకరు వీడ్కోలు పలికారు.

14న రాష్ట్ర వ్యాప్త ఆందోళన

(మొదటి పేజీ తరువాయి) పెరిగిపోయి అధిక వడ్డీలకు అప్పు చేసి వేసిన పంటలు ప్రకృతి వైపరీ త్యాల వల్ల నష్టపోయి చేసిన అప్పులు తీరకపోతే అవమానభారాలతో రైతులకు ఆత్మహత్యలు శరణ్యం అవుతున్నాయన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి కరువు తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగం వివరాలు సేకరించి ప్రస్తుత స్కెల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారాన్ని, పంటల బీమా పరిహారాన్ని చెల్లించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేసి కొత్తగా రుణాలు మంజూరు చేయాలన్నారు. సూక్ష్మ నీటి సేద్యం పరికరాలపై ఇచ్చే రాయితీని పెంచి ఇవ్వాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు కాలువలు కరెంటు రహదారుల పునరుద్ధర ణకు నిధులు కేటాయించాలన్నారు. నీటిపారుదల ప్రాజెక్టును పంట కాలువల పూర్తికి అవసరమైన నిధుల కేటాయింపు జరగాలన్నారు. కరువు తుఫా ను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర పరిశీలక బృందాలను పంపించి కేంద్ర ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టాలన్నారు. కరువు మాన్యువల్ ను కూడా సమూలంగా మార్చాలన్నా రు. జిల్లాలో ఇంతటి విపత్తు సంభవించిన జిల్లాలో ఎంపీ ఎమ్మెల్యేలు స్పందించకపోవడం బాధాకర మన్నా రు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కరువు విలయ తాండవం చేస్తున్న కరువు జాబితాలో ఒక్క మండ లం చేర్చకపోతే ఒక్క ప్రజాప్రతినిధి కూడా మాట్లాడ కపోవడం ప్రజల పట్ల వీరికున్న చిత్తశుద్ధి బయట పడుతుందన్నారు. జిల్లా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కరువుపై ప్రస్తావన చేస్తే అధికార పార్టీ మంత్రి ప్రజాప్రతినిధులు కరువు పై అవహేళన చేయడం వారి అహంకారానికి పరా కాష్ట అన్నారు. కరువు తుఫాను సహాయక చర్యలకై ఈనెల 14న కలెక్టరేట్ల వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య, ఎల్. నాగసుబ్బారెడ్డి, యం. వి సుబ్బారెడ్డి, సి.బషీరు న్నిస, సుబ్రహ్మణ్యం, పి.చంద్రశేఖర్, పి.సుబ్బ రాయుడు, ఎన్.వెంకటశివ, వీరశేఖర్, ఎన్ విజయలక్ష్మి, జి.వేణుగోపాల్, కే.సి.బాదుల్లా, వి.గంగా సురేష్, వెంకట్ రాముడు పాల్గొన్నారు.

మానవ హక్కుల కోసం నిరంతరం కృషి

విశాలాంధ్ర-పులివెందుల: చట్టపరమైన హక్కుల పరిరక్షణ, సామాజికపరమైన హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి గుర్తుగా జరుపుకునే వేడుక అంతర్జాతీ య మానవ హక్కుల దినోత్సవమని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిశోర్ అన్నారు. తొండూరులో ఆదివారం ఎస్‌పిఎఫ్ కార్యాలయంలో ఆయన సహచరులు, మిత్రులతో కలిసి అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం నుంచి సంక్రమించిన మానవ హక్కు లను కాలరాయడం నేరమన్నారు. అటువంటి వాటిని కాపాడుకోవడం కోసం మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటారని ఆయన వెల్లడించారు. సమానత్వం పాటించి అసమానతలను తగ్గించడమే ఐక్యరాజ్య సమితి నినాదమన్నారు. జాతికులభాష ప్రాంతీయత మతానికి అతీతంగా ఉన్నప్పుడే మానవ హక్కులకు పరిరక్షణ ఉంటుందని తెలిపారు. ఆ దిశగా సమష్టి బాధ్యతతో కృషి చేస్తామని ఆయన పిలుపునిచ్చారు.

టీడీపీలోకి 100 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత వల్లే, టీడిపి వైపు ఆకర్షితులవుతున్నారని కడప నియోజకవర్గ టీడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు.నగరంలోని 37, 20 డివిజన్లో 100 ముస్లిం కుటుంబాలు ఆదివా రం టి డి పి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ టీడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి సమక్షంలో టీడిపిలోకి చేరారు. వారికి రెడ్డప్ప వారి మాధవి టీడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి పోయారని చెప్పారు. కడప భూ కబ్జాలకు కేరాఫ్ గా మారిందని, ఆ పార్టీ నేతల అండదండలతోనే భూ కబ్జాలు జరుగుతు న్నాయని ఆమె ఆరోపించారు. ఎన్నిక లు ఎప్పుడు వస్తా యా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, వైసీపీకి బుద్ది చెప్పడం ఖాయమని ఆమె హెచ్చరించారు. అనంతరం అల్మాస్ పేటలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసి ,చంద్రబాబు ప్రవేశపెట్టిన ఎన్నికల మేని ఫెస్టో పథకాల లబ్ధిని స్థానికులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, గుర్రప్ప, పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

(మొదటి పేజీ తరువాయి) న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే, ప్రతిపక్షాలను లేకుండా చేయాలని, టిడిపి నాయకులను అక్రమ అరెస్టులతో జైళ్లకు పంపడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశం హయాంలో స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరిగిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును అక్రమ అరెస్టుతో జైలుకు పంపితే, న్యాయస్థానాల్లో వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాన్ని న్యాయవాదులు తిప్పి కొట్టారని చెప్పారు. రాజ్యాంగాన్ని అమలు పరిచే వారే న్యాయ వాదులని, ధర్మం, న్యాయం ఉండబట్టే చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చారన్నారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్ల చెల్లింపులకు గతిలేక, అప్పులు చేసే దౌర్భాగ్య స్థితికి రాష్ట్రాన్ని ఈ ప్రభుత్వం తీసుకు వచ్చిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయన ఎత్తి చూపారు. ఒకపక్క కరువు, మరో పక్క తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకునే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదన్నారు. ముందస్తుగా తుఫాన్ పరిస్థితులను ఎదుర్కొనే పరిజ్ఞానం కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబెట్టారు. రాష్ట్ర విభజనతో 16 వేల కోట్ల లోటు బడ్జెట్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు లోటును అధిగమించి, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు చేయించారని ఆయన చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ప్రతి ఒక్క న్యాయవాది టిడిపి గెలుపుకు రెడ్డప్ప గారి మాధవికి విజయం చేకూర్చాలని ఆయన న్యాయవాదులను కోరారు. కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ టిడిపి హయాంలో, ఇప్పటి వైకాపాలనలో కుటుంబ ఆర్థిక పరిస్థితికి ఎంతో వ్యత్యాసం ఉందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, రకరకాల పన్నుల భారాన్ని ప్రజల పై పెనుబారం మోపిందని ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక తీరుపై ఆమె నిప్పులు చెరిగారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని, చంద్రబాబు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, సబ్సిడీ రుణాలు అందివ్వడంతోపాటు, నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారని ఆమె గుర్తు చేశారు. విదేశీ విద్యకు ఆర్థిక సాయం అందించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం సంక్షేమ పథకాలు నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఒక్క రోడ్డు సౌకర్యంగా లేదని, కనీసం డ్రైనేజీ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, పట్టించుకునే వారే లేరన్నారు. బాధ్యతారహితంగా పాలకులు వ్యవహరిస్తే, ఇంటికి సాగనంపడం ఖాయమని ఆమె హెచ్చరించారు. ముందుగా అక్కడికి చేరుకున్న శ్రీనివాసరెడ్డి, మాధవి లకు ఘనస్వాగతం పలికి, దృశ్యాలు వా కప్పి పూలమాలలు వేసి న్యాయవాదులు సత్కరించారు.ఈ ఆత్మీయ సమావేశంలో మాజీ జిపి గుర్రప్ప, శివ శంకర్ రెడ్డి, జింక సుబ్బరాయుడు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

నీటి అవగాహన లేకనే రాయలసీమ నష్టపోయింది

నీటి అవగాహన రాయలసీమ రక్ష పుస్తకావిష్కరణ సభలో వక్తల వెల్లడి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పాలకుల ద్రోహంతో పాటు నీటి అవగాహన పెంపొందకనే రాయల సీమ తీవ్రంగా నష్టపోయిందని రాయలసీమ మేధావులు పాణి శ్రీనివాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని స్థానిక స్త్రీ శక్తిభవన్‌లో రాయలసీమ విద్యావంతులు వేదిక ఆధ్వర్యంలో సాగునీటి సాధనసమితి అధ్యక్షుడు బొజ్జ దశరధరామిరెడ్డి రచించిన నీటి అవగాహనే రాయలసీమకు రక్ష అనే పుస్తక ఆవిష్కరణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ పుస్తకావిష్కరణకు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బి.రామయ్య, సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నజీర్‌అహ్మద్, జనసేన ఇంచార్జ్ జీలాన్, డా.వరుణ్‌కుమార్ రెడ్డి, కథ రచయిత దాదాహయాద్, వరలక్ష్మి, జింకా సుబ్రమణ్యంలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ విద్యార్థి శక్తి జిల్లా కన్వీనర్ హరిత అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర నాయకులు సాగునీటి రంగ నిపుణులు శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ వాదులు రాయలసీమకు నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. ముఖ్యంగా కృష్ణ బేసిన్‌లో రాయలసీమ లేదని, పెన్నానగర్ బేసిన్ కిందఉందని వితండ వాదనలు చేస్తూ రాయలసీమకు కృష్ణాజలాల్లో నీటి హక్కులను కాలరాస్తున్నా రు. తెలంగాణ వాదనను జగన్ సర్కార్ తిప్పికొట్టడంలో విఫలమైందన్నారు. నాలుగురాష్ట్రాల మధ్య జరగవలసిన కృష్ణ జలాల పుణ: పంపిణీ కేవలం తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల మధ్యనే జరగడం వెనుక కేంద్రం కుట్ర ఉందన్నారు. ఇందుకు కేసీఆర్ కేంద్రంతో చేసే లాబింగ్ ఎంతో పనిచేసిం దన్నారు. విరసం మాజీ కార్యదర్శి పాణి మాట్లాడుతూ 60ఏళ్లుగా రాయలసీమకు నీళు లేవని పాలకపార్టీలన్ని రాయలసీమను దగా చేశాయన్నారు. నాటి రాయలసీమ ఉద్యమం కూడ మిగులు జలాల హక్కులకోసం మాత్రమే కొట్లాడిందన్నారు. కానీ రాయలసీమ మలిదశ ఉద్యమం మిగులు జలాలు కాదు రాయలసీమకు నికర జలాలు ఎలా సాధించుకోవచ్చో దారి చూపిం దన్నారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో నీటి అవగాహన లేక చాలా నష్టపోయిందన్నారు. దశరధరామిరెడ్డి పుస్తకం వెలువరించడం రాయలసీమ సమాజానికి అవసరం అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బి.రామయ్య మాట్లాడుతూ రాయలసీమకు జరిగిన అన్యాయం మీద విడివిడి పోరాటాలతో లాభం లేదన్నారు. అందరు ఒక తాటిమీదకు వచ్చి పోరాడితేనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక కోకన్వీనర్ మహమూద్, విరసం మాజీ కార్యదర్శి వరలక్ష్మి, చైతన్యమహిళా సంఘం కన్వీనర్ వర్ల లక్ష్మిదేవి, సృజన సామాజిక వేదిక కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, నాస్తిక సమాజం కన్వీనర్ వల్లపోలు రమణ, పలువురు రచయితలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: ఆదివారం 64 విక లాంగుల దినోత్సవ సందర్భంగా అన్న మయ్య జిల్లా రాయ చోటి మార్కెట్ యార్డ్ నందు వికలాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులుగా వికలాం గుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమల్ల రంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సమావేశానికి ఆహ్వానికులుగా కోనకృష్ణదేవరా యలు వారి సతీమణి, డాక్టర్ మహేశ్వర రాజు, రోటరీ క్లబ్ రిచ్ వి భాష, ఖాన్, భాస్కర్ రెడ్డి, రిజ్వీ భాష మరి కొంతమంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి పరుశురాం, మణికంఠ రెడ్డి, అన్వర్ భాషలు మాట్లాడుతూ వికలాంగులని చిన్నచూపు తప్పవికలాంగుల పట్ల అదే కనికరించడం లేదు అదే తెలంగాణలో ఉన్నటువంటి వికలాంగుల పైన ఏమాత్రం ఈ రాష్ట్రంలో లేదన్నారు. ఎంతోమంది పిల్లలు చదివి నిరుద్యోగులు ఉన్నారన్నారు. ఇప్పటికైనా ఎలక్షన్ దగ్గరగా వస్తుంది మీకు ఏమాత్రం అయినా వికలాంగుల ఓట్ల అవసరమైతే తెలంగాణ తరహాలో మన రాష్ట్రంలో కూడా అదే తరహాలో పెన్షన్ మంజూరు చేయకపోతే గతంలో వస్తున్నటువంటి ఎలక్షన్లో వికలాంగులు బుద్ధి చెప్పే అవకాశాలు మరెన్నో ఉన్నాయి అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం పూర్తి చేసుకున్న తర్వాత వచ్చినటువంటి వారికి సన్మానం కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్, అన్వర్ భాష పాల్గొన్నారు.

అమానత్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణంలోని భట్టు వీధిలో అమానత్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించామని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అతావుల్లా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తం నిధి కేంద్రాల్లో రక్త కొరత వల్ల అవసరార్థులు ఇబ్బంది పడుతున్నారని, దానికోసమే ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 20 మంది యువకులు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు డా.సయ్యద్ అహ్మద్, సలీం, జాకీర్, ముజీబ్, మసూద్, ఫర్హాన్, దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రసాద్, సులోచన, భవ్య, రెడ్డప్పలు పాల్గొన్నారు.

రామంజనేయులకు సుగవాసి ఘన నివాళి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డులో రాయుడుకాలనీ ఎదురుగా అనారోగ్యంతో ఆదివారం టీచర్ సుంకర రామాంజనేయులు మరణించారు. విషయం తెలిసి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మిషన్ ఇంద్రధనుస్సును విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: శిశువుల్లో, గర్భవతులలో వంద శాతం వ్యాధినిరోధకతను పెంచే సరి కొత్త మిషన్ ఇంద్రధనుష్ కార్యక్ర మాన్ని సమిష్టి కృషితో జయప్రదం చేద్దామని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండ య్య అన్నారు. ఈ సందర్భంగా డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మిషన్ ఇంద్రధనుస్సు పై ఆరోగ్య సిబ్బందికి, వైద్యులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఇవ్వడం జరిగిందన్నారు. విజయవంతంగా రెండు దశలు పూర్తి చేసామన్నారు. మిషన్ ఇంద్రధనస్సు యొక్క ప్రధాన ఉద్దేశ్యము ఐదు సంవత్సరాల లోపు, ప్రతి బిడ్డకు, ప్రతి గర్భవతికి, ఇప్పటివరకు అందని అన్ని వ్యాధినిరోధక టీకాలను అందేటట్లు చేయడమేనని, అంతిమంగా మీసిల్స్, రూబెల్లా వ్యాధులను 2023 సంవత్సరం అంతానికి తరిమివేయడమే అన్నారు. ఈ కార్యక్రమము సూక్ష్మ ప్రణాళిక వారిగా ఇంటింటికి తిరిగి జిల్లాలోని 501 సచివాలయ పరిధులలో ఆరోగ్య సిబ్బంది చే లబ్ధిదారులను గుర్తించడం, జరిగిందని తెలిపారు. గుర్తించిన బిడ్డలకు, గర్భిణీ స్త్రీలకు మూడవ విడతలో డిసెంబర్ 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రౌండ్ కు ఆరు దినాలు నిర్దేశించిన గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్ర మమునకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డాక్టర్ వై. ఎస్.ఆర్ గ్రామ ఆరోగ్య కేంద్రాలకు, సచివాలయములకు, అంగన్వాడీ కేంద్రాలకు పంపడం జరిగింది అన్నారు. ఇప్పటికే ఇంటింటి సర్వే లో 2సం లోపు వ్యాక్సిన్ వేసుకోవలసిన లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. హెడ్ కౌంట్ సర్వేలో 5సం లోపు పిల్లలకు టీకాలు పూర్తిగా అందాయా లేదా అని మరియు గర్భ వతులు కు టి.డి టీకాలు వేసుకు న్నారా లేదా అని సర్వేలో ఇంటింటికి వెళ్లి అడిగి విచారించడం జరిగిందన్నారు.

పిల్లల లో లెఫ్ట్ ఔట్ మరియు డ్రోపౌట్స్ వారిని గుర్తించామన్నారు. అన్ని లైన్ డిపార్ట్మెంట్ వారితో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్య శాఖ, పంచాయతీ రాజ్ మరియు అర్బన్ డెవలప్మెంట్ శాఖల సమన్వయం తో ఈ రెండవ విడత మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమంలో అందరూ పాల్గొని ఆరోగ్య వంతమైన సమాజ స్థాపనకు కలసి విజయం సాధిస్తామని డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ కొండయ్య పిలుపునిచ్చారు.

వివాహ రిసెప్షన్ విందులో పాల్గొన్న సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణం అభి కన్వెన్షన్ హాల్లో మాసాపేటకు చెందిన బడిశెట్టి ఫణీంద్ర కుమారుడు సూర్య తేజ్, గాయత్రిల వివాహ రిసెప్షన్ విందు ఆదివారం జరిగింది. ఈ విందుకు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు.

15న సిపిఐ కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈనెల15న సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరుగు తుందని నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య పేర్కొన్నారు. ఆదివారం పాత్రి కేయు ల సమావేశం ఏర్పా టు చేసి మాట్లా డారు. ఈ కార్యవర్గ సమావే శానికి సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసిం హులు, జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ హాజరవుతార న్నారు. ప్రధాన అజెండా 98వ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం, 2024 సంవత్సరం పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ, ఈనెల 17న మదనపల్లి లో జరిగే శిక్షణ తరగతుల గురించే ప్రధాన అజెండా అన్నారు. తప్పనిసరిగా నియోజక వర్గ కార్యవర్గ సభ్యులు అందరూ హాజరు కావాలన్నారు. ఎన్ని పనులు ఉన్నా కార్యవర్గ సమావేశానికి తప్పనిసరిగా రావాలన్నారు. ఎవరికి ఎలాంటి అనుమతులు లేవన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి భూపేష్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధి భూపేష్ రెడ్డి తోనే సాధ్య పడుతుందని దొడియం టీడీపీ యువనేత మల్లెల రవీంద్రా రెడ్డి అన్నారు. ఆదివారం సాయం త్రం విశాలాంధ్ర మైలవరం ప్రతినిధితో మాట్లాడు తూ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడు తోం దని ఆరోపించారు. మండల కేంద్రమైన మైలవరం లో టెక్స్‌టైల్ పార్క్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని అలాగే జలాశయం లో పూడిక తీసేస్తే ఎక్కువ నీటిని నిల్వ చేయవచ్చని పేర్కొన్నారు. ఒక వైపు కరువుతో మరో వైపు అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల్లో వున్నారని వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ పేరుతో ఉద్యోగాలు వస్తాయని మభ్యపెట్టడం తప్ప నియోజకవర్గం లోని ఎవరికి కూడా ఒరిగిందేమి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యో గాల కోసం కొన్ని లక్షల మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రెండు సార్లు డియస్సి నోటిఫికేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. నియోజక వర్గం లో అభివృద్ధి జరగాలంటే భూపేష్ ఎమ్మెల్యే గా గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాబట్టి ప్రజలు రానున్న ఎన్నికల్లో భూపేష్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని నియోజకవర్గం ప్రజలను కోరారు.

ఇంగ్లీష్ మీడియంలో జాతీయస్థాయి గుర్తింపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రభుత్వ పాఠశా లల్లో ఇంగ్లీష్ మీడి యం బోధన ప్రవేశపెట్టిన నేపథ్యంలో జాతీయ స్థాయి గుర్తింపు లభించడం హర్షనీయమని వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.షాహీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ కన్వీనర్ అబ్దుల్‌ఖాదర్ పేర్కొన్నారు. ఆదివారం వారు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ అచేవ్‌మెంట్ సర్వే -2023లో ఏపీ విద్యార్థులు సత్తా చాటారని వారు గుర్తుచేశారు. సర్వేలో భాగంగా నిర్వహించిన ఇంగ్లీష్ మీడియం పరీక్షకు దేశవ్యాప్తంగా 1.12కోట్ల మందిని ఎంపిక చేయగా మన రాష్ట్రం నుండి 5,40,408 మంది (84.11%) పరీక్ష వ్రాయడాన్ని వారు గుర్తుకు తెచ్చారు. రాష్ట్రంలో వైసీపీఅధికారం చేపట్టాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తెచ్చి అందుకు అనుగుణంగా విద్యారంగాన్ని బలోపేతం చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వైఎస్ జగన్‌కు అండగా నిలవాలని వారు కోరారు.

అయ్యప్ప భక్తులకు వైసీపీ నేతల సంఘీభావం

విశాలాంధ్ర- పులివెందుల: కాలి నడకన శబరిల మల వెళ్తున్న అయ్యప్ప భక్తులకు వైసీపీ నేతలు సంఘీభావం తెలిపారు. లింగాల మండ లం అంబక పల్లె నుంచి గురుస్వామి బండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యం లో శనివారం పాదయాత్రగా శబరిమలై బయలుదేరారు. వీరంద రూ ఆదివారం కదిరి చేరుకున్నారు. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యం లో ఏడో దపా పాదయాత్రగా వెళుతున్నారు. వీరందరూ దాదాపు 500కిలోమీటర్ల కాలినడకన పయాణం చేసిన తర్వాత అనంతరం శబరిగిరీశుడిని దర్శించుకుని మొక్కులను తీర్చుకోవడం ఆనవాయి తీగా వస్తోంది. ఎంతో సాహసం, ధైర్యం ఉంటేనే సుమారు 500కిలోమీటర్ల పాదయాత్ర (పాదరక్షలు లేకుండా) చేస్తారు. ఈ క్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సి పల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, నరసిం హస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మురళీలు అయ్యప్ప భక్తులను కలుసుకుని పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని ఆశీర్వదించారు.

బాలం సంజీవమ్మ నేత్రదానం

విశాలాంధ్ర- వేంపల్లె: వేం పల్లి పట్టణం కరణం వీధి కి చెందిన బాలం సంజీ వమ్మ (86 సంవత్సరాలు) మరణించడం తో కుమారుడు నాగ మల్లయ్య, కోడలు మాధవి, మనవడు భరత్, మనవరాలు హిమజలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి హుటాహుటిన మృతు రాలి స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేక రించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా నేత్ర సేకర ణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో నేత్రదా నం పట్ల అవగాహనా కల్పించి 9966509364 లేదా 7093 204537 లకు సమాచారం ఇచ్చి నట్లు అయితే మరణానంతరం మట్టిలో కలిసిపో యే నేత్రాలు దా నం చేయడం ఇద్దరు అంధులకు చూపు ఇచ్చేలా అంధరహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేసేందుకు అవకాశం ఉంటుంద న్నారు. నేత్రదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను బం ధువులు, సేవాసమితి బృందం అభినందనలు తెలిపారు.

పేదల సంక్షేమమే సీఎం ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైలవరం : పేద, బడుగు బలహీన వర్గాల కు చెందిన వారి సంక్షే మమే రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ధ్యేయం అని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం మండలంలోని పెద్దకొమెర్ల గ్రామంలో దాదాపు రెండు కోట్ల రూపాయ లతో నిర్మిం చిన పలు భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే, ఎంపిపి, వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి మాట్లా డుతూ ప్రజా సంక్షేమ కోసం సీఎం జగన్ మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర దేశంలోనే మొదటి స్థానం ఉందని పేర్కొన్నారు. నవర త్నాలు పథకం ద్వారా ఇంటింటికి అర్హులైన లబ్ధిదారు లకు వాలింటర్స్ ద్వారా పథకాలు అందుతున్నాయని అన్నారు. ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందుకుంటే గ్రామ సచివాలయంలలో దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా అందు తాయని అన్నారు. మండల వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి మాట్లా డుతూ జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషి వలన మం డలంలో అనేక అభి వృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. జగనన్న కాలనీల లో వేగవంతంగా పనులు కొనసాగుతున్నాయని అన్నారు .కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సహకారం తో మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఈ సంద ర్భంగా వారికి ఎంపిపి సావిత్రి, వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివాగురివి రెడ్డి, చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీశ్వర రెడ్డి,పెద్దకొమెర్ల సర్పంచ్ చిన్నయ్య రెడ్డి,జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి, నాయకులు వినయ్ కుమార్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి మరియు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలపై సీఎం స్పందించాలి

విశాలాంధ్ర-బద్వేల్ : ఈనెల 14వ తేదీన జరిగే మంత్రివర్గ క్యాబినెట్ మీటింగ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి 2017 మార్చి నెల 24వ తేదీన విజయవాడ అలంకార్ సెంటర్. ధర్నా చౌక్ నందు వీఆర్ఏలకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పే స్కేల్ ఇస్తూ నామినీలను రెగ్యులర్ చేస్తూ అర్హులైన వారికి వారి విద్యా అర్హతలకు అనుగుణంగా పదోన్నతులు కల్పిస్తూ ముఖ్యమంత్రి ఆమోదం తెలపాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలలో అతి ముఖ్యమైన రెవెన్యూ శాఖలో చిరు ఉద్యోగులుగా గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఏ) సుమారు 24 వేల మంది పనిచేస్తూ ఉన్నారు. ఈ రెవెన్యూ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి మొదలుకొని నేటి వరకు కూడా ప్రభుత్వాలకు రాత్రి. పగలు అనే తేడా లేకుండా వెట్టి చాకిరీ చేస్తూ ఊడిగం చేస్తున్నారు. ఈ విషయం గుర్తించిన ఆనాటి ప్రతిపక్ష నేతగా విఆర్ఏలకు మద్దతు ఇచ్చి ఆనాటి శాసనసభ సమావేశం ను సైతం బాయికాట్ చేసి 2017 సం,, మార్చి 24వ తేదీ శు క్రవారం. మిట్ట మధ్యాహ్నం. 02.30 ని,, విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నాచౌక్‌లోని వీఆర్ఏల ధర్నా. వద్దకు వచ్చి మా ప్రభుత్వం ఏర్పడగానే కేవలం ఒకే ఒక వారం రోజుల లోపు జీతం 15000 పెంపుదల చేస్తానని అలాగే వీఆర్ఏల అన్ని సమస్యలు పరిష్కరింపబడతాయని మీ అందరి ముఖాలలో చిరునవ్వులు తప్పక చూస్తా నని వేలాదిమంది వీఆర్ఏల సమక్షంలో మరియు రాష్ట్ర మీడియా సమక్షంలో మాట ఇచ్చి ప్రకటించిన సంగతి మీరు గుర్తెరగాలి సుమా ..? మీ ప్రభుత్వం ఏర్పడడం జరిగింది మీ 5 సంవత్సరముల కాల పరిమితి కూడా తీరిపోనుంది. కానీ మీ ప్రభుత్వంలో కనీసం 5 రూ. అయినా మీరు విఆర్ఏలకు ఇచ్చిన దాఖలాలు లేవు. ఇది మా దౌర్భాగ్యం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలో అందరూ సమానమే అనే విషయం విస్మరిం చారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వీఆర్ఏలు ఇదే ఆఖరి అవకాశంగా వేలాదిమంది వీఆర్ఏలు లక్షల సంఖ్యలో వారి కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్న విషయం ముఖ్యమంత్రి ప్రభుత్వ పెద్దలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. 300 డి.ఎ.ను 500 రూ. పెంచుతూ ముఖ్యమంత్రి సంతకం చేసినప్పటికీ సుమారు నాలుగు నెలలు అవుతున్నా నేటికీ కూడా జీ.వో. విడుదల కాలేదు. వీఆర్ఏలు ఎక్కువ శాతం ఎస్సీ.ఎస్టీ. బిసి.ముస్లిం. మైనార్టీ. వర్గాలకు చెందినవారు. వీరు కటిక పేదరికంతో దారి ద్రంతో ఇంటిల్లపాది అర్థాకలితో అలమటిస్తున్నారు. ఈసడింపులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలపై సానుకూలంగా వ్యవహరిం చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

వికలాంగుల హక్కులు కూడా మానవ హక్కులే

విశాలాంధ్ర-పులివెందుల: వికలాంగుల హక్కులు కూడా మానవ హక్కులేనని పౌర సరఫరాలశాఖ డైరెక్ట రు హాలు గంగాధర్‌రెడ్డి వెల్లడిం చారు. అంతర్జాతీయ విక లాంగుల వారోత్సవాలలో భాగంగా మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించు కొని పట్టణంలోని ముద్దనూ రు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో, రెడ్డికమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హాలుగంగా ధర్ రెడ్డి, గ్రూప్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుదీకర్ రెడ్డి, ఒతూరు రసూల్ తదితరులతో కలిసి, దివ్యాంగుల స్ఫూర్తిప్రదాతల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం రెడ్డికమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ వారు సమకూర్చిన బ్లాంకెట్స్ (దుప్పట్ల)ను 30మంది దివ్యాంగులకు వితరణగా అం దించారు. అనంతరం ఆర్సీడీఎస్ సభ్యులు హాలు గంగాధర్ రెడ్డి, చింతకుంట సుదీకర్ రెడ్డి, రసూల్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి తదితరులను దుశ్శాలు వాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ సి డి ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి, వికలాంగుల నెట్వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , ఆర్ సి డి ఎస్ కార్యవర్గ సభ్యులు చప్పిడి కృష్ణారెడ్డి , రెడ్డియూత్ నాయకులు ప్రదీప్ రెడ్డి, శివమోహన్ రెడ్డి, మహేంద్రరెడ్డి, హరీశ్ రెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ సభ్యులు వెంకట సుబ్బయ్య, గంగయ్య, మహేశ్వర్ రెడ్డి, సిద్దారెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరికలు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని లేటపల్లె గ్రామంలో పలు కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చు కున్నాయి ఆయా గ్రామాలలో జరిగిన బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం తెలుగుదేశం బాధ్యులు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో సుమారు 200 పైగా కుటుంబాలు తెలుగుదేశంలో చేరాయి. ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ స్వాగతం పలుకుతూ వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గ్రామాల అభివృద్ధికి అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు ప్రభుత్వంలో అరాచక పాలన చర్మ గీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని గుర్తు చేశారు. తెలుగుదేశం మేనిఫెస్టో హామీలను తాను గెలుపుకు దోహదపడతాయని జరుగనున్న ఎన్నికల లో తాను విజయం నల్లేరు నడకేనా ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి మాజీ ఉపయం పీపీ వాసుదేవ రెడ్డి లేతపల్లె జనార్దన్ ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి నియోజక వర్గం రైతు అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి కాపు ప్రచార నాయకుడు దాది రామయ్య కంకర సుబ్బారెడ్డి జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పాతాళ సోమేశ్వరుని ఆలయంలో పుత్తా పూజలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక పర మట వీధిలో వెలిసిన పాతాళ సోమేశ్వరుని ఆలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆయన సతీమణితో కలిసి ఈశ్వరునికి ఘనంగా పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అంత కముందే ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి అనంతరం పూజలు కార్యక్రమంలో దంపతులు ఇరువురు కలిసి పూజా కార్యక్ర మాల్లో నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను సేవించారు ఈ కార్యక్రమం లో శివ మాల ధారణ గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్రస్వామి కల్యాణం

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని కొండూరు గ్రామ పంచాయతీలో వెలసిన అతిపురాతన వీరభద్రస్వామి దేవాలయం లో ఆదివారం భద్రకాళీ అమ్మవార్లు వీరభద్రస్వామి 6వ కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని కీ.శే.కొత్తమద్ది సుబ్బయ్య ఆయన సతీమణి కీ.శే.లక్ష్మీదేవి కుమారు లు నాగరాజు, కృష్ణమూర్తి, వీరకుమార్, శివరాంప్రసాద్, సత్యనారాయణ, పవన్ కుమార్‌లు కడప నగరమేయర్ సురేష్ బాబు వారి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు.

ఇంటింటికీ టిడిపి కార్యక్రమం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధి లోని నసంత పురం గ్రామం లో ఆదివారం ఉదయం ఇంటింటికీ బాబు ష్యురిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీటిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులుపుత్తా నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం ప్రవేశపెట్టిన మేనిఫెస్టబుల్ వాటిపై ఆ గ్రామస్తులకు వివరించారు. అంతకు ముందే గ్రామంలోని సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చంద్రన్న ప్రవేశపెట్టిన పథకాలుపై వివరించారు. మహిళలను ఆర్థికంగానూ భరోసా కల్పించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పథకాల ప్రవేశపెట్టిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి. నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి టిడిపి వాణిజ్య విభాగంనాయకుడు ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి రైతు నిజగవర్గ అధ్యక్షులు చాపాడు ప్రభాకర్ రెడ్డి కాపు నియోజకవర్గం ప్రచార నాయకుడు దాది రామయ్య కంకర సుబ్బారెడ్డి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

25 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పోరుమమిళ్ళ లోని శివాల యం వీధికి చెందిన 25 కుటుంబాలు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి సమక్షంలో ఆదివారం టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరారు. బట్టు కాశాయ్య ఆధ్వర్యంలో ఓం ప్రసాద్, జాజ మురళి, కాశయ్య, సంగీత శ్రీను, సంషిర్, శ్రీహరి, సాయి, ఖాదర్ బాషా, మధు, రంగాచారి, సుబ్బాచారి, లక్ష్మి నారాయణ అచారి, మల్లికార్జున అచారు, శంకరాచారి, బాల బ్రహ్మ ఆచారి, సుధాకర్, అన్వర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హులందరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అదిస్తున్నారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చి పాలన నచ్చితేనే ఓటు వేయమని అడుగుతున్నారని అన్నారు. తమ పాలన పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతుందని, ఐడి నచ్చే వీరు పార్టీలో చేరారని అన్నారు. కార్యక్రమంలో నియోజక వర్గ బూత్ కమిటీల కన్వీనర్ కల్లూరు రమణ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సి బాషా, కొ ఆప్షన్ సభ్యులు అల్లా, ఉప సర్పంచ్ రాళ్ళపల్లి రవి, నాయకులు రాళ్ళపల్లి నరసింహులు, హబిబ్, చాపాటి సాయి పాల్గొన్నారు.

ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలి : సిపిఐ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మండల కేం ద్రంలోని అంబే ద్కర్ బాలికల గురుకుల పాఠ శాల ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు పేరెంట్స్ కమిటీ సభ్యులతో కలిసి కూలిన గోడను పరిశీలించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ఈ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో దాదాపు వెయ్యి మంది విద్యార్థినిలు చదువుకుంటున్నారు. హాస్టల్ భవనానికి సేఫ్టీ గా ఉన్న ప్రహరీ గోడ కూలిపోయి రెండు సంవత్సరాలు అవుతున్న పట్టించుకునే ఎవరు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టూ దట్టమైన పొదలు కంపచెట్లు ఉండడం తో రాత్రి సమయంలో విద్యార్థినీలు అత్యవసర సమయాలలో వారు బాత్రూములు వైపు వెళ్లాలంటే కూడా ఎప్పుడు ఏం జరుగుతుందో అటువైపు నుండి ఎవరు వస్తారు అని భయాం దోళనలతో విద్యార్థినిలు ఉన్నారని అన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థినిలకు రక్షణగా ఉండేందుకు సేఫ్టీ వాలు మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు సురేష్ రామ్మోహన్ కిషోర్ బాలకృష్ణ రెడ్డయ్య పాల్గొన్నారు.

50 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజిక వర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక సూపర్‌బజార్ రోడ్డులోని శూలం ప్రసాద్ మరియు 50కుటుంబాలు పార్టీలో చేరిన అనంతరం టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడు తూ రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. అధికారం ఉంది కదా అని నాపై తప్పుడు కేసులు బనా యించారని, 31రోజులు జైలుకు కూడ వెల్లి వచ్చానని తెలిపారు. ఎవరు ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ను చేస్తానని తెలిపారు. ప్రొద్దుటూరు లో ప్రజలు, వ్యాపా రస్థులు ప్రజలకు చెల్లిం చాల్సిన ట్యాక్స్‌తో పాటు, ఆర్బికే ట్యాక్స్ కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారని అన్నా రు. ప్రొద్దుటూరులో అవినీతి, అక్రమాలు పెరిగి పోయాయని అన్నారు. ఈ ప్రాంతం లోని శూలం ప్రసాద్‌తో పాటు 50కుటుంబాలు తేదేపా లో చేరుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్‌రెడ్డి, వైఎస్ జబీవుల్లా, శ్రీనివాసులు యాదవ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ డే వారోత్సవాల సందర్భంగా అవగాహన

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ఆంధ్ర ప్రదేష్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు డీఏపీసీయూ జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్య ఎడ్యుకేశనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళా గ్రూప్ సంఘాల సభ్యులకు హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహణ కార్యక్ర మాన్ని బొల్లవరం కమ్యూ నిటి హాల్‌నందు నిర్వహించారు. ఈ సంధర్భం గా చైతన్య ఎడ్యుకే శనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన గర్భవతి నుండి బిడ్డకు రాకుం డా మందులు ఉపయోగించి రక్షించుకోవచ్చని, అలాగే ప్రతి ఒక్కరు 1097 టోల్ ఫ్రీ నంబరుకు కాల్‌చేసి హెచ్ఐవిపై సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రూప్‌లీడర్, సీఆర్‌పీ షహనాజ్‌తో పాటు 80మంది డ్వాక్రా మహిళలు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

సకాలంలో జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: ఉపాధ్యా యులందరికీ సకాలంలో జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ ,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాయ చోటి రవిశంకర్ ప్రధాన కార్యదర్శి కల్లూరు శ్రీనివాసులు రాష్ట్ర ఉపా ధ్యక్షులు అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు. ఆదివారం వారు అన్న మయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని బీటిఏ కార్యాలయంలో మాట్లా డుతూ గత రెండు సంవత్సరాల నుంచి ఉపాధ్యాయులకు జీతాలు నెలలో 15 వ తేదీ వచ్చినా కూడా అకౌంట్లో జమ కాని సంద ర్భాలు ఉన్నాయని దాని కారణంగా బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించలేక చెక్ బౌన్స్ లు కావడం వ్యక్తిగత సిబిల్ స్కోర్ పడిపోవడం వల్ల ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దెచెన్నుగారి చిన్న చెంద్రాయుడు ,బాలిపోగు రెడ్డెయ్య రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర లు పాల్గొన్నారు.

వినియోగదారులు తమ హక్కులపై అవగాహన పొందాలి

విశాలాంధ్ర-రాయచోటి: వినియోగదారు లు తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాలని ఏపీసీఆర్పీఎఫ్ సిబ్బంది దర్బా ర్, రవి శంకర్, విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(ఏపీ సి ఆర్ పి ఎఫ్) ఆధ్వర్యంలో సంబేపల్లిలోని కేజీబీవీ గురుకుల పాఠశాల, దేవపట్ల గురుకుల పాఠశాలల నందు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వస్తువులు, ఉత్పత్తులు, నాణ్యత, పరిమాణం, స్వచ్ఛత, దర గురించి తెలియజేసే హక్కు వినియోగదారుల హక్కు అన్నారు. వినియోగదారులు దోపిడ కి పాల్పడే అన్యాయమైన వాణిజ్య పద్ధతులకు వ్యతిరేకంగా పరిష్కారం కోరే హక్కు అని తెలియచేసారు. వినియోగ దారులు సేవలో లోపం ఉన్నట్లు గుర్తించిన ట్లు అయితే వారు వినియోగదారుల రక్షణ చట్టం 2019 క్రింద పిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి ఈసీ నెంబర్ సిద్దయ్య పాఠశాలల సిబ్బంది శ్రీకల,కళావతి, పావని, విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో భారీగా చేరికలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఆదివారం జన సేన పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. యస్. ఉప్పరపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల నుంచి పెద్దలు, యువకులు, మహిళలు సుమారు 150 మంది చేరినట్లు, ఆపార్టీ రాజంపేట నేత యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..ఆపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నచ్చి యువకులు పార్టీలో చేరేం దుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ విజయ దుందుభి మోగించనున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కట్టా మల్లికార్జున, వంశీ, రవి, కదిరి ప్రతాప్, కొత్తపల్లి ఖాదర్ వల్లి, బంద్ గారి బాద్షా, గంప రమణ, పోతిరెడ్డి రుద్ర ప్రతాప్, మల్లికార్జున, బంగారు పల్లె సుబ్రహ్మణ్యం, హరి, బచ్చుల నాగేంద్ర, కదిరి గోపయ్య, హరి రెడ్డి, రేవూరి మూర్తి, ఏరి పెద్ద సుబ్బయ్య, బొమ్మ తట్టి హరి, మల్లి, రుద్ర, నంద్యాల ప్రతాప్, నం ద్యాల అజయ్, నరసిం హ, ఆకాష్, తిరు వెంకటేష్, నంద్యాల సుబ్బయ్య, తమ్మిశెట్టి రెడ్డయ్య, వల్లపు వెంకటేష్ , వల్లెపు సురేష్, గజ్జల హరినాద్ రెడ్డి ,వల్లప్ప నగేష్ ,శివయ్య, తప్పిట మహేష్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, గజ్జల నరసింహారెడ్డి, తప్పేట నాగ సుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి, రమణారెడ్డి, సూర్య ప్రతాప్, పుత్తా ఎల్లయ్య,పుత్తా రాజు రాజంపేట జనసేన నాయకులు మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు ,ఆకుల చలపతి, పివిఆర్ కుమార్, పత్తి నారాయణ, రామకృష్ణ రాజు, రాజా ఆచారి, చిట్టే భాస్కర్, మౌల, సుండుపల్లి నాయకులు చింతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు, స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సంధర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఏపీ జాయింట్ సెక్రటరీ మేకల వెంకటన్న నంద్యాలలోని నందమూరి నగర్ వద్ద ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో అనాథ పిల్లలకు దుప్పట్లు, స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మానవహక్కుల గురించి పిల్లలకు వివరించారు. మానవహక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహణ కలిగిఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె ఎల్లయ్య మాదిగ, దేవిశెట్టి హరీష్‌బాబు, పేరూరువిజయ్, సత్యం, రవి, రామయ్య, రత్నరాజు, హరిప్రసాద్, శోభారాణి, మేకల రవి, కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేశ స్పందన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలంలోని కొర్రపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కర్నూలు అమీలియో హాస్పిటల్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్‌బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ ఫౌండర్ మహమ్మద్ ఉమర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేశ స్పందన లభిం చింది. ఈ క్యాంపుకు ముఖ్య అతిధిగా ప్రముఖ డాక్టర్ నాగన్న పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో హార్ట్ పేషంట్లకు 2డీ, ఈసీహెచ్ఓ మరియు ఈసీజీ పరీక్షలను డా.ప్రశాంతి, డా.ఆస్మాలు చేశారు. దాదా పు 170మందికి వైద్యము చేసి ఉచితంగా మందులు అందచేశారు. అందరు ఆరో గ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుం దని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఈ వైద్య శిబిరం లో పాల్గొన్న అమీలియో హాస్పిటల్ వైద్య బృందం సిబ్బందికి, సహకరించిన ప్రతి ఒక్కరికి ఫౌండర్ ఉమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాళెం మండల జాతీయ బీసీ సమైక్యసంఘం అధ్యక్షులు రామసుబ్బయ్య, కార్యదర్శి మహమ్మద్ అలీ, శనివారపు సుబ్బరాయు డుతో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని సుద్ధలవాండ్లపల్లి రోడ్ లో గల మణికంఠగిరి (అయ్య ప్పస్వామి దేవ స్థానం) నందు అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న అయ్యప్ప భక్తులకు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం (భిక్ష)లో రాయచోటి నియో జకవర్గ టిడిపి నేత మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర నేత ఫరూక్ షిబ్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన నాయకులకు గురుస్వాములు మరియు అయ్యప్ప స్వాములు ఘన స్వాగతం పలికారు.

వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు హెల్త్ అసిస్టెంట్ లుగా ప్రమోషన్ ఇవ్వాలి

రోజుకు మూడుసార్లు బయోమెట్రిక్ మినహాయింపు ఇవ్వాలి

అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి,ఉప ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు:గత నాలుగు సంవత్సరాలుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న హెల్త్ సెక్రెటరీలకు గ్రేడ్ -3 నుంచి మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇవ్వాలని, ఆన్ లైన్ యాపులు కుదించి, పనిభారం తగ్గించాలని ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి,ఉప ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు.ఆదివారం పీలేరు స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీలు గత నాలుగు సంవత్సరాలుగా సాదారణ బదిలీలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు.హెల్త్ సెక్రెటరీలకు మ్యాచ్ వల్ బదిలీలు ఇచ్చారని దీని వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు.సాదరణ బదిలీలు అవకాశం కల్పించాలని కోరారు.హెల్త్ సెక్రెటరీలుగా గ్రేడ్ -3 నుంచి మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ అవకాశం కల్పించాలని కోరారు.యూనిఫాం అలవెన్సులు ఇవ్వాలని, నాలుగు సంవత్సరాలుగా హెల్త్ సెక్రెటరీస్ సమస్యలు రాష్ట్ర స్థాయిలో అధికారుల దృష్టికి తీసుకుపోతున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు..ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రెటరీలు రమాదేవి,సరిత, దివ్య ధీపిక, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మంటల్లో మానవ హక్కులకు 75 ఏండ్లు

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక పీలేరు మండల మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ ప్రాథమిక హక్కుల దినోత్సవంతో పాటు ప్రాథమిక విధులు పాటించాలని పిలుపునిచ్చారు. నేడు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం 1948 డిసెంబరు పదో తేదీన పారిస్‌లో సమావేశమైన ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ- ప్రపంచ వ్యాప్తంగా పౌరహక్కుల పరిరక్షణకు ప్రతిజ్ఞ చేసింది. అదే సార్వత్రిక మానవ హక్కుల ప్రకటనగా ప్రసిద్ధి పొందింది. వ్యక్తుల ప్రాథమిక హక్కులను నిర్వచించిన ఆ తీర్మానం- మనుషులందరూ సమానులని స్పష్టీకరించింది. జాతి, వర్ణం, మతం, లింగం, భాష, పుట్టుక, సామాజిక హెూదా, రాజకీయ భావాలు, అభిప్రాయాలు, ఆస్తిపాస్తులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరి హక్కులకూ రక్షణ లభించాలని అది ఉద్ఘాటిస్తోంది. మానవ హక్కుల చరిత్రలో మైలురాయి వంటి ఆ ప్రకటన వెలువడి నేటికి 75ఏళ్లు పూర్తవుతున్నాయి. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల సహయ కార్యదర్శి నగరి మడుగు సుభాష్, జిల్లా ఉపాధ్యక్షులుజెట్టి మల్లికార్జున,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,పాల్గొన్నారు.

బాబు తోనే రాష్ట్రానికి షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర-మదనపల్లి : నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం మండల పార్టీ అధ్యక్షులు పుర్ర వెంకటరమణ అధ్యక్షతన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకటేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి పాల్గొన్నారు. ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 రూపాయలు అందించబడునని ప్రజలకు తెలియజేశారు , రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన పార్టీలను గెలిపించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు.

అప్పుల కుప్పగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : తులసిరెడ్డి విమర్శ

విశాలాంధ్ర-పీలేరు:నరేంద్రమోడీ, జగన్ రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాహుకేతువులుగా దాపరించాయని,అప్పుల కుప్పగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, దివాళా దిశగా వైసీపీ ప్రభుత్వం తయారు అయిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా చేర్మెన్ ఎన్. తులసి రెడ్డి మండిపడ్డారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 115 లక్షల కోట్లు అప్పు చేసిందని దేశాన్ని అప్పుల భారత్ గా తయారు చేశారని నిప్పులు చెరిగారు. నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు,ప్రభుత్వ రంగ సంస్థలు ఇండియా ఈజ్ ఫర్ సేల్ అంటూ అమ్మకానికి పెట్టిందని ఆరోపించారు.కేంద్రం పరిధిలో ఉన్న 14లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అవి ఎవ్వరికి ఇవ్వలేదని అన్నారు.మోడీ ప్రభుత్వంలో "అచ్చే దిన్" బదులు చచ్చే దినాలొచ్చాయని,"సబ్ కా వికాస్" బదులు సబ్ కా వినాష్ జరుగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా లాంటి సంజీవినీని పంగనామాలుపెట్టి,రాయలసీమ,ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీకి తిలోదకాలు ఇచ్చిందని, కడపజిల్లా స్టీల్ ప్లాంట్ కు స్వస్తి పలికి మోడీ ద్రోహం చేశారని, దుగరాజపట్నం ఓడరేవు ఊసే లేదని పోలవరం ప్రశ్నార్థకంగా మారిందన్నారు.జగన్ రెడ్డి ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, నిత్యావసరాలు సామాన్య మానవులకు అందుబాటులో లేకుండా,అతనికంటే ఘనుడు ఆయన దేశాన్ని అప్పుల పాలు చేస్తేఈయన లక్షల కోట్లరూపాయలు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పులాంధ్ర ప్రదేశ్ గా మార్చారని,రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్‌గా మార్చారనిరౌడీలురాజ్యమేలుతున్నారని,పూటకో రౌడీ, పేటలో రౌడీ తయారు చేశారన్నారు.ల్యాండ్ మాఫియా, శాండ్ మాఫియా వైన్ మాఫియా మైన్ మాఫియా అంటూ మాఫియా రాజ్యంగా మారిందన్నారు.విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్నులతో బాదుడే బాదుడు అంటూ ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు.ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా, విద్యార్థుల పట్ల కంసమామగా తయారయ్యారని,మాట తప్పడం మడమతిప్పడం దిన చర్య అయిందని నవ రత్నాలు నకిలీ రత్నాలుగా మారాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అల్లా భకష్, ప్రధాన కార్యదర్శి శ్రీ వర్ధన్ చౌదరి, బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,రాష్ట్ర ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తేజ,మండల అధ్యక్షులు శ్రీకాంత్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: చంద్రబాబుతోనే భవిష్యత్తు అని తెదేపా నేతలు అన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వాల్మీకిపురంలోని బ్రాహ్మణ వీధి హసన్ ఖనవీధి రిలయన్స్ టవర్ వీధులలో మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీకి ఇంటింటా కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత బస్సు ప్రయాణము, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, నిరుద్యోగులకు నెలకు 3000 రుణ సహాయం, మహిళలకు 18000రుణ సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వలిగట్ల వెంకటరమణ ,రాజేంద్ర ఆచారి, పి వి నారాయణ, బోక్కసం రామకృష్ణ ,ఆనంద, కోసూరి రమేష్, కువైట్ సయ్యద్ భాష, డిష్ బ్రదర్స్, హనీఫ్ ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో విస్తృతంగా కార్డెన్ సర్చ్

విశాలాంధ్ర-మదనపల్లి :అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారు జామున మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని. మదనపల్లి పట్టణం నక్కల దీన్నే తండా. మదనపల్లి తాలూకా పరిధిలోని నారమాకుల తండా.ముదివేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రమరెడ్డి వారి పల్లి కాలనీ. మొలకల చెరువు సర్కిల్ పరిధిలోని పెద్దమండెం మండలం బండ కింద పల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో తమ అధికారులు కార్డెన్ సెర్చ్ నిర్వహించి.సుమారు 66 లీటర్ల నాటు సారా.15 బస్తాల సారా తయారీకి ఉపయోగించే చెక్క.రికార్డులు సక్రమంగా లేని 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని.సుమారు 13%ూా%.లీటర్ల నాటు సారాలీటర్ల నాటు సారా ఊటలను ధ్వంసం చేసినట్లు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ కేశప్ప తెలియజేశారు.ఇప్పటికే తమ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పలుసార్లు అక్రమ నాటుసార స్థావరాలపై దాడులు చేసి కొంతమందిని అరెస్టు చేసి రిమాండ్ కూడా పంపినామన్నారు.నాటు సారా తయారీదారులు, అమ్మకం దారులపైకేసులు నమోదు చేసి రిమాండ్కు పంపడమే కాకుండా వారిపై షీట్స్ కూడా ఓపెన్ చేశామన్నారు. జిల్లా బహిష్కరణ కూడా చేయడం జరిగిందని.అక్రమ నాటు సారా తయారీదారులు తమ పద్ధతి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు.సైబర్ క్రైమ్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్డెన్ సెర్చ్ దాడుల్లో మదనపల్లి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంచార్జ్ .తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్.రూరల్ ఇన్స్పెక్టర్ శివాంజనేయులు.మొలకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి మధు.ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ,కాపులు రాజకీయంగా ఎదగాలి

విసికే పార్టీ ప్రధాన కార్యదర్శి పిటిఎం శివ ప్రసాద్

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు ఎస్సి,ఎస్టీ, బిసి,మైనారిటీ వర్గాలు బానిస బతుకులు వీడి రాజకీయంగా ఎదగాలని నేడు రెడ్డి, కమ్మ కులాల నాయకులు పరిపాలన సాగిస్తున్నారంటే మనం ఓట్లు వేస్తేనే వారు నాయకులుగా చలామణి అవుతున్నారని,విసికే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివ ప్రసాద్ ఆరోపించారు.రూల్ ఆంధ్ర పేరుతో పీలేరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం బి కే ఆర్ రెసిడెన్స్ లో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, కాపుల రాజకీయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గణపతి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మోహన్, వి సి కే పార్టీ సహాయ కార్యదర్శి పాలకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థి రజక పతకం కైవసం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.సాయినాథ్ నాయక్ ఆంధ్రా జోనల్ పురుషుల బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించి ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. రాజమహేంద్రవరంలో శ్రీ గౌతమి వ్యాయమ కలశాలలో జరిగిన ఛాంపియన్‌షిప్ లో 80కేజీ ల బరువును ఎత్తి ఈ విదార్థి ప్రతిభ కనపరిచినట్లు ఆయన అన్నారు. 10వ ప్రపంచ స్ట్రెంత్‌లిఫ్టింగ్ ఇంక్లైన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ 2023 లో పాల్గొనేందుకు కూడా ఈ విద్యార్థి ఎంపిక అయినట్లు ఈ నెల 18 నుంచి 21న లాల్బహదూర్ శాస్త్రి స్టేడియంలో హైదరాబాద్‌లో జరిగే పోటీలలో పాల్గొంటాడని ఆయన అన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థి ని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

27 నుంచి మున్సిపల్ కార్మికుల 'సమ్మె' ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ :ఈనెల 27 నుంచి మునిసిపల్ కార్మికుల సమ్మె నిర్వహిస్తున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ పేర్కొన్నారు.(ఏఐటీయూసీ) జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె వెళుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు.ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30 సవరించి సిల్డ్, అన్ స్కిల్ట్, సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలన్నారు.

సహజవనరుల సంపదను కొల్లకొడుతున్న వైసీపీ నేతలు

జనసైనికుల సేవలు అభినందనీయం..నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:రాష్ట్రంలో ఇసుక, మట్టి,భూ ఆక్రమణలు, కొండల్ని కొల్లగొడుతూ, సహజ వనరుల సంపద వేల కోట్లు సొమ్ము చేసుకొంటూ రాష్ట్రాన్ని అధోగతిపాలు పట్టిస్తున్న వైసీపీ నేతల్ని తరిమికొట్టాలని,తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.ఆయన పీలేరు పట్టణం కడపరోడ్డులోని తులసీ రైస్ మిల్,చెన్నారెడ్డి కాలనీ,ఎస్వి డీలక్స్ వీధి, మల్లెల వీధి, తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు,మహిళలు అభిమానులతో కలిసి చంద్రబాబు మహానాడు వేదికగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో ఉన్న సంక్షేమాల్ని ఇంటింటా వివరించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వెనకబడిపోతూ వెలవెలాడుతుందన్నారు. ఆదాయం సృష్టించడం చేతగాని ముఖ్యమంత్రి ఉన్నదంతా ఊడ్చుతూ ఖజానా ఖాళీ చేస్తూ చేతులు పైకెత్తేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఉండడం రాష్ట్ర ప్రజల దురదృష్ట మని అన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలకు తావివ్వకుండా తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో మార్పు కోరుకొంటూ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు పొత్తుకుదిరే క్రమంలో పీలేరు నియోజకవర్గ పరిధిలో జనసేన ఇంచార్జ్ బెజవాడ దినేష్ పిలుపుమేరకు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ, కిషోర్ కుమార్ రెడ్డి చేపట్టిన బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి చేయూతనిస్తూ మేమున్నాం అంటూ అండదండలు అందిస్తూ కిషోర్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ అభయహస్తం అందిస్తూ ఆకర్షణగా నిలుస్తున్న వారి సేవలు అభినంద నీయమని జయహెూ జన సైనికా అంటూ కిషోర్ కుమార్ రెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

2024 ఎన్నికలే టార్గెట్..

ప్రధాన పార్టీలు హోరా హోరీ.!- నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన
పోటా పోటీ కార్యక్రమాల నిర్వహణ- ఉమ్మడి కడప జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయం

విశాలాంధ్ర -రాజంపేట: రానున్న సార్వత్రిక 2024 ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ నాయకులు పావులు కదుపుతున్నారు. అధికార పార్టీతో పాటు, ప్రతిపక్షాలు దూకుడు పెంచాయి. నియోజకవర్గాలపై క్యాడర్ దృష్టి సారించి పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబునాయుడు పర్యటించగా, యువగళం పాదయాత్ర పేరుతో నారా లోకేష్ ఉమ్మడి జిల్లాలో పాదయాత్ర నిర్వహించారు. అన్నమయ్య జిల్లా నూతన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన చమర్తి జగన్మోహన్ రాజు గెలుపే లక్ష్యంగా పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు.బీజేపీ సైతం రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన పురందేశ్వరి రాజంపేటలో భారీ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించి అధికార పార్టీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇలా ఎవరికి వారి జిల్లాలో పర్యటిస్తూ.. తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ కండువా వేసుకున్న యల్లటూరి శ్రీనివాసరాజు నియోజవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లి జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఇలా ఉమ్మడి కడప జిల్లాల పరిధిలో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కుతోంది.

ఉమ్మడి కడప జిల్లాల్లో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. వచ్చే ఎన్నికలే టార్గెట్ గా ముందుకు పోతున్నాయి. అధికార పార్టీని ఢీ కొట్టేందుకు టిడిపి, జనసేన కలిసి సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గాలపై నేతలు ప్రధాన దృష్టి కేంద్రీకరించి, ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు క్యాడర్ పై దృష్టి పెట్టి కార్యక్రమాలు చేస్తున్నాయి. ఇప్పటి నుంచే ప్రయ త్నాలు మొదలు పెట్టారు. ఇప్పటికే ప్రతిపక్ష టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన పేరుతో కడప మరియు అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి ప్రాజెక్టును సందర్శించగా, యువగళం పేరుతో నారాలోకేష్ ఉమ్మడి కడప జిల్లాలో పాదయాత్ర చేపట్టారు. ఇక బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాజంపేటలో బిజెపి నేతలతో కలిసి సమావేశం నిర్వహించి ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ఇక అధికార వైసీపీ నేతలు ఎక్కడి కక్కడ నియోజకవర్గాల పై దృష్టి సారిస్తున్నారు. అంతే కాదు జనసేన కూడా నిత్యం ప్రజల్లో ఉండేందుకు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జనసేన గెలుపే లక్ష్యంగా భారీ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇలా రాజకీయ పార్టీలు ఎవరికి వారు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుండటంతో జిల్లాల్లో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కుతోంది. అధికారా వైసీపీ ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరుగుతూ క్యాడర్ కు నమ్మ కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీకి తిరుగు లేదనే విధంగా ప్రయ త్నాలు చేస్తున్నారు. వైసీపీ ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ పథకాల పంపిణీలో నేరుగా పాల్గొన్నారు. వీరికి ధీటుగా ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి. పార్టీబలోపేతంతో పాటు వచ్చే ఎన్ని కలను దృష్టిలో పెట్టుకుని ప్రయత్నాలు మొదలు పెట్టారు. గ్రామ స్థాయి నుంచి కార్యక్రమాలు మొదలు పెట్టారు. క్యాడర్ ను కదిలించే ప్రయత్నాలు చేస్తున్నారు.జిల్లాల్లో చంద్రబాబు, లోకేష్ కార్యక్రమాలు విజయవంతం కావడంతో ఆపార్టీశ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లాల్లోని నేతలు, కార్యకర్తలను కలుపుకుని నియోజకవర్గాల పరిధిలో బలోపేతం చేయాలని దృష్టి పెట్టారు. టీడీపీ నేతలు ఒకేతాటి పై నడుస్తుండటంతో కార్యకర్తల్లో మనోస్థైర్యం పెరుగుతోంది. వచ్చే ఎన్నికలకు పదును పెట్టాలని సూచిస్తున్నారు. అంతే కాదు చేరికలపైన దృష్టి పెడుతున్నారు. బలమైన నేతలను పార్టీలో చేర్చుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా అధికార వైసీపీ నేతలు సైతం ధీమాతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం త మదేననే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాల్లోని నియోజకవర్గాలంతా కలియ తిరుగుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ప్రజా సమస్యల పై తీవ్రంగా స్పందిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో వివిధ కారణాలతో పింఛన్లు ఆగిపోయిన వారందరికీ తిరిగి పెన్షన్ వచ్చేలా అధికార పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు. ఓ వైపు సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండగా నియోజకవర్గాలలో అన్ని పార్టీ నాయకులు స్పీడ్ పెంచారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి కడప జిల్లాల్లో రాజకీయ పార్టీలు అప్రమత్తం అవుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తలపడేందుకు వైసీపీ, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు సిద్ధంగా ఉన్నామనే సంకేతాలు ఇస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు.

యాదవ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-మదనపల్లె రురల్: యాదవ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం మదనపల్లె నియోజకవర్గ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గోవర్ధనగిరిలోని శ్రీకృష్ణ ఆలయంలో జరిగింది. సంఘ కార్యవర్గ అధ్యక్షులు వెంకటయ్య, కుమార్ మాట్లాడుతూ యాదవ సొసైటీలో ఉద్యోగస్తుల పిల్లలకు, చదువు, ఉద్యోగ నైపుణ్యంలో శిక్షణ, చదువు కోసం ఉపయోగపడే పుస్తకాలు ఉచితంగా అందజేస్తామన్నారు. వారికి ఆర్థికంగా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. సాఫ్ట్‌వేర్, సివిల్స్ లో రాణించేవారికి ఉచితంగా శిక్షణ ఇచ్చి వారి ఉద్యోగాలు ఇచ్చే విధంగా చూస్తామన్నారు. అనంతరం యాదవ రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ ఆలయం అధ్యక్షులు శంకరయాదవ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆగని అక్రమ నిర్మాణాలు

విశాలాంధ్ర-బి.కొత్తకోట: మండలంలోని బీరంగి గ్రామ సర్వేనెం బర్ 58 నందు,గతంలో ప్రభుత్వం మంజూరు చేసి ఉన్న పెయిం టర్స్ కాలనీ ప్రజలకు మరియు ఆదర్శ పాఠశాల విద్యార్థులకూ ప్లే గ్రౌండ్,కమ్యూనిటీ పర్పస్ కొరకు కేటాయించిన ప్రభుత్వ భూమిని కొందరు రెవెన్యూ అధికారుల అండదండలతో కబ్జాలు చేసుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని,మండల తహసీల్దార్ కు అనేకసార్లు విన్నవించినా ఏమాత్రం చర్యలు తీసుకోవడంలేదని సిపిఐ నియోజకవర్గకార్యదర్శి ఎస్ మనోహర్ రెడ్డి శనివారం అన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని గత నెల 24వ తేదీన స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణ నందు ప్రభుత్వం జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి స్వయంగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్ మాన్ అహ్మద్ ఖాన్ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రతినిధి బృందం స్వయంగా అర్జీ ఇచ్చి మొరపెట్టుకున్నా కూడా, సదరు అక్రమ నిర్మా ణాలను రెవెన్యూ అధికారులు ఆపలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.సదరు కబ్జాలను చూస్తున్న మరికొందరు ఇంకను మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని కాజేయాలని ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎం.అష్రఫ్ అల్లి, ఎస్.తంబయ్య శెట్టి,జి. రఘునాథ్ పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర- మదనపల్లి : కుటుంబ సమస్యలతో ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఎందుకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండ లంలోని జగన్ కాలనీలో కాపురం ఉంటున్న శ్రీనివాసులు భార్య వి పార్వతి 55 కుటుంబ సమస్యల కారణంగా జీవితం పై విరక్తి చెంది మనస్థాపంతో ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి బాధితు రాలని చికిత్స నిమిత్తం హుటాహు టిన స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలిం చగా డాక్టర్లు వైద్యం అందిం చడంతో కోలుకుంటుంది. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

నేడు "స్పందన" కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కరించేం దుకు నేడు (సోమవారం) "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా స్పందన నిర్వహిస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదాలు ఏర్పాటు

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలం జంగాలపల్లె గ్రామపంచాయితీ కమ్మ పాలెం లో శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాములకు20 మందికి ఉచితంగా శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తులకు వాహనం శబరిమల యాత్ర నందు భోజన వసతి ఏర్పాటుచేసిన మాజీ ఎంపీపీ తనయుడు దారపు నేని రాజా నాయుడు అయ్యప్ప స్వాములకు సమకూర్చారు శబరి మలై అయ్యప్ప స్వాములు యాత్ర సజావుగా జరగాలని అయ్యప్పను వేడుకున్నారని రాజ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు బజాజ్ షోరూం అధినేత అయ్యప్ప నాయుడు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

గాజుల అలంకరణలో సంతాన లక్ష్మీస్వరూపిణి రెడ్డమ్మ తల్లి

విశాలాంధ్ర -గుర్రంకొండ: గుర్రంకొండ మండలం చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రెడ్డమ్మ తల్లికి కార్తీక మాసం సందర్భంగా వివిధ వర్ణముల గాజులతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడమైనది. విశేష అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ రెడ్డెమ్మ తల్లిని భక్తాదులం దరూ దర్శించుకుని, తమ మొక్కులు చెల్లించు కున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు కల్పించినట్లు ఆలయ ఈవో మంజుల తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-రామసముద్రం: కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని నూతనం గా నియమితులైన మదనపల్లె నియోజకవర్గం కిసాన్ కేతన్ మజుద్ అధ్యక్షుడు గంగిరెడ్డి తెలిపారు రామసముద్రం మండలం పూల పాడు పంచాయితీ దిన్నిపల్లికి చెందిన గంగి రెడ్డిని నియోజకవర్గ రైతు సంఘం నాయ కుడుగా కాంగ్రెస్ పార్టీ నియమించడం సం తోషించదగ్గ విషయమని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తెలిపారు ఆదివారం రాజంపేట లో కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యుడు తలసిరెడ్డి రాయచోటి జిల్లా రైతు సంఘం నాయకుడుచెన్నకృష్ణ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.



భవిష్యత్‌కు గ్యారెంటీ బాండు రిజిస్ట్రేషన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని కలమల్ల, హనుమనగుత్తి గ్రామాలలో ఆదివారం తెలుగుదేశం పార్టీ వర్గీయులు పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని బాబుషూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలపై బాండు రిజిస్ట్రేషన్ కార్యక్ర మం నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలో పెద్ద సంఖ్య లో బాండు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగింది.టీడీపీశ్రేణులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పథకాల ప్రయోజనాలను వివరించారు. దీంతో రిజిస్ట్రేషన్‌కు ప్రజలు ఆసక్తి కనబరిచారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం యర్రగుంట్ల మండలంలో చురుకుగా సాగుతోంది.

మున్సిపల్ కాంప్లెక్సు రూముల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధి లో నూతనం గా నిర్మిస్తున్న మున్సిపల్ కాంప్లెక్సులను ఆదివారం ఓఎస్డీ అనిల్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనరు నరసింహా రెడ్డి, మున్సిపల్ వైసీపీ వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు పరిశీలించారు. అక్కడి భవన సముదాయాల నాణ్యత తదితర అంశాలను వారు చర్చిం చారు. ఈ నెలలో ముఖ్యమంత్రి జగన్ పర్యటనకు ముందే రూములను వ్యాపారులకు అప్పడిం చనున్నారు. ప్రారంభోత్స వం నాటికి రూములు పొందిన వ్యాపారులందరూ సిద్దం చేసుకోవాలని వారు సూచించారు.

11 మందికి కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా కేంద్ర మైన రాయ చోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 11 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట, రైల్వే కోడూరు,పీలేరు నియోజకవర్గంలోని కెవి పల్లె,యర్రా వారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ, పెద్దమండెం, సత్యసాయి జిల్లాలోని కదిరి తదితర ప్రాంతాల నుండి వచ్చిన 30 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో 11 మందికి ఆపరేషన్లు చేశారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 40 మంది కంటి రోగులకు ఉచితంగా అద్దాలు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు భాష కంటి వైద్యులు సురేష్ బాబు,ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్య క్షులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్ కుమార్, చైతన్య ఆధ్వర్యంలో యాచా కులకి, కుష్ఠు వ్యాధి గ్రస్తులకి దుప్పట్లు పంపిణి చేశారు. క్రిస్మస్ మాసంలో సేవకార్యక్రమా లతో పేదలను ఆదుకో వడ మే నిజమైన క్రిస్మస్ అని, ప్రతి ఒక్కరి తమ సంతోషం కోసం వృధా ఖర్చులు మాని పేదలకు సహాయం చేసి అందులో వుండే ఆనందాన్ని ఆత్మ సంతృప్తి చవి చూడాలన్నారు. కార్యక్రమంలో రత్న కారుణ్య పాల్గొన్నారు.

మానవ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రతి సంవత్సరము డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం గా జరుపుకుంటున్నాము. 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి తొలి సారిగా మానవ హక్కులను ఆమోదిం చింది. అప్పటినుండి ప్రతి సంవత్సరము డిసెంబర్ 10వ తేదీన హ్యూమన్ రైట్స్ డే గా జరుపుకుంటున్నాము అని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాలగిరి శివ తెలిపారు. మేము గత ఆరు సంవత్సరము లుగా మానవ హక్కుల పరిరక్షణకై పోరాడుతూ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఉన్నాము. ఇదే విషయంపై అఖిలపక్ష మానవ హక్కుల సంఘాలతో కలిసి అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ప్రజలకు తెలియజేయడం ఉద్దేశం. ఎవరికైనా ప్రజలకు హక్కులకు భంగం కలిగిన వారికి ఉచిత న్యాయ సల హాలు కావాలన్నా వారు నిర్భ యంగా మమ్మల్ని సంప్రదిం చవచ్చు. మేము మా కాంగ్రెస్ పార్టీ మానవ హక్కు ల సంఘం తరపున వారికి పూర్తిగా ఉచిత న్యాయం చేసేలా మానవ హక్కుల పై అవగాహన సదస్సు కార్యక్ర మంలో రాబోయే కాలంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా కృషి చేస్తామని మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రూపనగుడి సిద్దయ్య,ఆలిండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ చీఫ్ అశోక్ కుమార్ రెడ్డి, మల్లికార్జున, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారతదేశం లో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటి అమలు చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ నంద్యాల సరోజమ్మ డిమాండ్ చేశారు.డిసెంబర్ 12వ తేదీ జరగబోయే నిరవధిక సమ్మె విజయవంతం చేయాలంటూ ఆదివారం పుల్లంపేట మండలంలోని కేతరాజుపల్లి లో లబ్ధిదారుల తల్లిదండ్రులకు సమ్మెకు సంబంధించిన కరపత్రాలు పంచిపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్ వాడిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. తెలంగాణ కన్న అదనంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్ వాడిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ఘోర వైఫల్యం చెందారని విమర్శించారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం తగదన్నారు.2017 నుండి పెండింగ్ లో ఉన్న టిఏ, డిఏ అంగన్వాడి సెంటర్ అద్దె చెల్లించాలన్నారు. అంగన్వాడీల పై రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ నాగమణి లబ్ధిదారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదలపాలిట వరం గరిబ్ కళ్యాణ్ యోజన పథకం

విశాలాంధ్ర-వేంపల్లె: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం కింద పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యం వరంలాంటిదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ తో కలిసి రేషన్ ఇచ్చే వాహనాలకు మోడీ బొమ్మను అతికించారు అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. పేద ప్రజల పట్ల చిత్తశుద్ధితో బిజెపి కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకాన్ని మరో 5 ఏళ్ల వరకు పొడగించడం శుభపరిణామన్నారు. కరోనా సమయంలో ప్రధాని నరేంద్రమోడీ ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. దీంతో దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. అలాగే ఉచితంగా కరోనా వ్యాక్సిన్ కూడా అందించారన్నారు. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రధాని మోడీ అలుపెరగని సేవలు చేస్తున్నారన్నారు. ముద్రయోజన, బేటీపడావో-బేటీబచావో, సుకన్య సమృద్ధి యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ తదితర 306 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా స్మార్ట్ సిటీ కింద రాష్ట్రంలోని కాకినాడ, తిరుపతి, అమరావతి, విశాఖపట్నం లను గుర్తించి కేంద్ర నిధులతో అభివృద్ధి చేపట్టడం జరుగుతోందన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ.. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుష్మా, సునీల్, ప్రసాద్ రెడ్డి, దొంతు సుమన్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు పవన్ కుమార్, మాదా లోకేష్, సురేంద్ర సాయి, మునగల చంద్ర షణ్ముఖ్ పాల్గొన్నారు.

శ్రీదుర్గమ్మ సన్నిధిలో చైర్మన్ హర్షవర్ధన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విజయవాడలోని శ్రీకనకదుర్గ అమ్మవారిని ఆదివారం ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కార్తీకమాసంలో అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా సకల భోగాలు లభిస్తాయని శాస్త్రం చెబుతున్న నేపథ్యంలో చైర్మన్ దుర్గమ్మను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రైతుల కడగండ్లు తీర్చాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.కాగా చైర్మన్ వెంట పార్టీ సీనియర్ నాయకులు నిడిజువ్వి రాజారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

సమిష్టి కృషితోనే విజయం: బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి విజయకేతం ఎగర వెయ్యాలంటే సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని రాజంపేట నియోజక వర్గ ఇన్చార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని పోలి గ్రామ పంచాయతీలోని చిన్నిల్లగారి పల్లి టిడిపి సీనియర్ నాయకులు పోలి సుబ్బారెడ్డి ఆహ్వాన మేరకు అల్పాహార విందుకు హాజరయ్యారు. ఇరువురు నాయకులు రాజంపేటలో టిడిపి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని చర్చించుకున్నారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు పోలి సుబ్బారెడ్డి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు.అనంతరం బత్యాల చెంగల్ నాయుడును పోలి సుబ్బారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక రంగనాథస్వామి ఆలయంలో ఆదివారం చిన్నారులకు బహుమతులను ప్రదానం చేశారు. వీరశైవ లింగాయతి సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని మహిళలు, చిన్నారులకు వివిధ రకాల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీల విజేతలకు ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర, విరూపాక్షి కోటయ్యల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంగడి నాగేంద్ర, సుంకర వీరయ్య, చాట్ల వీరభద్రయ్య, కార్తీక్, చాట్ల రవిశంకర్, శేఖర్, నటరాజ్, మల్లికార్జున, చంద్రశేఖర్, సుధాకర్, ఈశ్వరయ్య, విజయ్,బిందేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో: పులివెందుల మండల పరిధిలోని గూండాలయ్యకోనలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్తీక భోజన కార్యక్రమం అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దలు సమావేశం ఏర్పాటు చేశారు. యాదవ సంఘం అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ తదితర అంశాలపై చర్చించారు. అలాగే ప్రతి నెలా ఒకటో తేదీన యాదవలందరూ సమావేశమై యోగ క్షేమాలు తెలుసుకోవాలని పెద్దలు సూచించారు. కాగా ఇక్కడ వెలసిన మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బలిజ సంఘం ఆధ్వర్యంలో: పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ మండపంలో ఆదివారం బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం బలిజ సంఘం భవిష్యత్ కార్యాచరణపై పెద్దలు చర్చించారు. సంఘం ప్రయోజనాల దృష్ట్యా అందరూ శ్రమించాలని వారు కోరారు. బలిజ సంఘం అధ్యక్షుడు గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బలిజ కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.